స్మార్ట్ సిటీపై కెసిఆర్ కుటుంబానివన్నీ అబద్ధాలే

- కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే స్మార్ట్ సిటీ నిధులపై కెసిఆర్ కుటుంబం అబద్దాలను ప్రచారం చేస్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద తెలంగాణకు రూ.వెయ్యి కోట్ల నిధుల్లో ఇప్పటివరకూ రూ.392 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. వరంగల్, కరీంనగర్ నగరాలకు ఈ పథకం కింద విడుదల చేయాల్సిన 50 శాతం మ్యాచింగ్ గ్రాంట్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకూ పూర్తిగా విడుదల చేయలేదని విమర్శించారు. కేవలం రూ.210 కోట్లే ఇచ్చిందనీ, అదీ కేంద్రం ఒత్తిడి మేరకు 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచే విడుదల చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో సకాలంలో నిధులు విడుదల చేసి ఉంటే ఇప్పటికే ఆ నగరాల్లో డ్రెయినేజీ సౌకర్యం అందుబాటులోకి వచ్చేదని పేర్కొన్నారు. అమృత్ 2.0 పథకం కింద తెలంగాణలోని పట్టణాల్లో మెరుగైన సౌకర్యాల కల్పన కోసం రూ.2780 కోట్లను కేంద్రం కేటాయించిందని తెలిపారు. రాష్ట్రంలోని ముఖ్యమైన శాఖలన్నీ ఒక కుటుంబం చేతుల్లో ఉన్నాయని విమర్శించారు.

మూసీ ముప్పు

- జంటజలాశయాల నుంచి ఉధృత ప్రవాహం
- పలు వంతెనలు మూసివేత
- మూసీ పరివాహక ప్రాంతాల్లో హైఅలర్ట్
- ఎప్పటికప్పుడూ పరిస్థితులను సమీక్షిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మూసీ ఉగ్రరూపం దాల్చింది. పరివాహక ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు.. పై నుంచి వరద ప్రవాహం వల్ల హైదరాబాద్ జంట జలాశయాలు నిండి ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో పూర్తి గేట్లను ఎత్తేశారు. దాంతో మూసీ నదిలో వరద ప్రవాహం ఉధృతంగా పారుతోంది. శివారు ప్రాంతాలు, పాత బస్తీల్లోని పలు కాలనీల్లోకి వరద చొచ్చుకొచ్చింది. ఎప్పుడు ఎటువైపు నుంచి వరద దూసుకొస్తుందోనని ప్రజలు హడలిపోతున్నారు. చాదర్‌ఘాట్, మూసారంబాగ్ వంతెనలపై నుంచి వరద ప్రవాహం పోటెత్తుతోంది. మరో రెండ్రోజులు వర్షాలు పడతాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. హైదరాబాద్‌లో పరిస్థితిపై ఉన్నతాధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి కెటిఆర్.. ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశాలిచ్చారు. జిహెచ్‌ఎంసి, జలమండలి, పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

రాకపోకలకు తీవ్ర అంతరాయం

వరద ప్రవాహం కొనసాగుతుండటంతో జంట జలాశయాలు, హుస్సేన్‌సాగర్‌కు వరద పోటెత్తుతోంది. ఈ క్రమంలో ఉస్మాన్‌సాగర్ (గండిపేట), హిమాయత్‌సాగర్, హుస్సేన్‌సాగర్ నుంచి భారీగా వరద నీటిని మూసీలోకి వదిలారు.

ముసారంబాగ్ వంతెనపై నుంచి మూసినది ప్రవాహం

దాదాపు 21 వేల క్యూసెక్కుల వరద నీరు మూసీలో చేరుతోంది. ఉస్మాన్‌సాగర్ 13 గేట్లు, హిమాయత్‌సాగర్ ఎనిమిది గేట్లు ఎత్తేశారు. ప్రస్తుతం ఉస్మాన్‌సాగర్ ఇన్‌ఫ్లో 7500 క్యూసెక్కులు ఉండగా, ఔట్‌ఫ్లో 8281 క్యూసెక్కులు ఉంది. హిమాయత్ సాగర్ ఇన్‌ఫ్లో 7000 క్యూసెక్కులు ఉండగా, ఔట్‌ఫ్లో 7,708 క్యూసెక్కులు ఉంది. ఈ క్రమంలో మూసీ పరివాహక ప్రాంతాలు నీట మునిగాయి. పలు ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇదిలావుండగా మూసీనది ఉధృతితో అప్రమత్తమైన అధికారులు పరివాహక ప్రాంతాల్లో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మూసారంబాగ్, చాదర్‌ఘాట్, పురానాపూల్ వంతెనలపై రాకపోకలను నిలిపేశారు. నగర శివార్లో, ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుపై వరదనీరు పెరుగుతుండడంతో పరిస్థితిని సమీక్షించిన పోలీస్ అధికారులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ప్రజలు అనవసరంగా బయటకు రావద్దని సూచించారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని కోరారు.

జలాశయాలను సందర్శించిన జలమండలి ఎండి దానకిశోర్

జంట జలాశయాలను బుధవారం ఉదయం జలమండలి ఎండీ దానకిశోర్ సందర్శించారు. వరద ప్రవాహాన్ని పరిశీలించిన ఆయన అధికారులతో సమీక్షించారు. రెండు జలాశయాల వద్ద భద్రత మరింత పెంచాలని పోలీసులకు సూచించారు. సామాన్య ప్రజలు, సందర్శకులు జంట జలాశయాల వద్దకు రావొద్దని చెప్పారు. మూసీ నది పరివాహక ప్రాంతాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జలమండలి, జిహెచ్‌ఎంసి, పోలీసుల శాఖకు సూచించారు. మూడు పోలీస్ కమిషనరేట్లతో జలమండలి నిరంతరం సమన్వయం చేసుకుంటోందని తెలిపారు. గత సంవత్సరం ఒక్క హిమాయత్ సాగర్ నుంచే 26 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని, ఈసారి రెండు జలాశయాల నుంచి కలిపి కూడా గతసారి కంటే తక్కువ నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్, ట్రాన్స్‌మిషన్ సిజిఎం దశరథరెడ్డి, జిఎంలు, డిజిఎంలు పాల్గొన్నారు.

రెండ్రోజుల నుంచి రాకపోకలు నిలిపివేత

యాదాద్రిభువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జూలూరు, బిబినగర్ మండలం రుద్రవెల్లి గ్రామాల మధ్యన ఉన్న వంతెనపై నుంచి మూసీ ఉధృతంగా ప్రవహించడంతో రెండ్రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి. జూలూరు, కప్రాయపల్లి, పెద్దగూడెం, పోచంపల్లి, బీబీనగర్ నుండి నాగాపురం, రుద్రవెల్లి, పల్లెగూడెం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దాంతో యాదాద్రి భువనగిరికి వెళ్లాలంటే ఘటకేసర్ మీదుగా ఆయా గ్రామాల నుంచి వలిగొండ వయా యాదాద్రికి చేరుకోవాల్సి వస్తోంది.

ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడాలి

- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడాలని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈనెల 25న హనుమకొండ జిల్లా కాజీపేటలోని ఫాతిమానగర్‌లోని బాలవికాస భవన్‌లో సోమవారం మొదలైన ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అధ్యక్షతన సమావేశాల్లో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పలు తీర్మానాలను ప్రతిపాదించగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఆమోదించారు.

వ్యవసాయ రంగంలో వ్యవసాయ కార్మికుల పాత్ర కీలకమైనదని, వారి సంక్షేమానికి, రక్షణ కోసం గుర్తింపు కార్డులు ఇవ్వడంతో పాటు ప్రత్యేక అధికారాలతో కేంద్ర ప్రభుత్వం సమగ్ర చట్టం చేయాలని, తీర్మానం చేశారు. ఎక్సైజ్, రెవెన్యూ, కస్టమ్స్, మార్కెటింగ్ తదితర ప్రభుత్వ సంస్థల రాబడి ఆదాయాల నుంచి వ్యవసాయ కార్మికుల కోసం ప్రత్యేక నిధిని సమకూర్చాలి. రాష్ట్రంలో 73 షెడ్యూల్డ్ పరిశ్రమల్లో కనీస వేతనాల జీవోలను విడుదల చేయాలని, ఎనిమిదేళ్లు జారీ చేయని కనీస వేతనాల జీఒలని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు మూడున తలపెట్టిన చలో హైదరాబాద్‌కు మద్దతు తెలిపింది. రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకు అనుగుణంగా పోడు భూముల దరఖాస్తులను పరిశీలించి హక్కుపత్రాలను ఇవ్వాలని, గిరిజనులు, ఆదివాసీలపైన ప్రభుత్వ నిర్బంధాన్ని ఆపాలని తీర్మానం చేశారు. ధరణి పోర్టల్‌లో ఉన్న సాంకేతిక సమస్యలను సరిదిద్ది, భూ రికార్డులోని లోపాలను సరిచేసి పట్టా పాసుపుస్తకాలు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ సమావేశం తీర్మానం చేసింది. కాగా, రాష్ట్రవ్యాప్తంగా విఆర్ఒలు చేస్తున్న నిరసన కార్యక్రమాలకు రాష్ట్రకమిటీ మద్దతు తెలిపింది. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి, జిల్లా కమిటీ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి, రాగుల రమేష్, వాంకుదోత్ వీరన్న, గుమ్మడిరాజుల రాములు, మంద సంపత్, దొగ్గెల తిరుపతి, డి భానునాయక్, లింగయ్య, మిశ్రీన్ సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న విబి రాఘవులు

వరదలో చిక్కుకున్న 150 మంది కూలీలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం సంతాయిపేట భీమేశ్వర వాగు ఉధృతంగా ప్రవహించడంతో సుమారు 150 మంది వ్యవసాయ కూలీలు, గ్రామస్తులు చిక్కుకున్నారు. రోజు మాదిరిగానే వివిధ పనుల కోసం సంతాయిపేట గ్రామానికి చెందిన పలువురు కూలీలు వ్యవసాయ పనులకు వెళ్లారు. బుధవారం మధ్యాహ్నం భారీ వర్షం పడటంతో వాగు ఉధృతంగా ప్రవహించింది. వాగు ఉధృతి ప్రయాణానికి వీలులేకుండా ఉండటంతో కూలీల అక్కడే చిక్కుకుపోయారు. తాడ్వాయి ఎస్ఐ ఆంజనేయులు తన సిబ్బందితో వెళ్లి అక్కడ పరిస్థితిని పరిశీలించారు. వరద ఉధృతి తగ్గితే ట్రాక్టర్ల సహాయంతో ప్రజలను తరలించేందుకు ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు.

అప్రమత్తంగా ఉండండి

- ప్రాణనష్టం జరగొద్దు
- అధికారులతో కెటిఆర్ వీడియో కాన్ఫరెన్స్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలోని పలు పట్టణాల్లో పరిస్థితులపై తెలంగాణ పురపాలకశాఖ మంత్రి కెటిఆర్ బుధవారం ప్రగతిభవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిహెచ్‌ఎంసి, జలమండలి, పురపాలకశాఖ ఉన్నతాధికారుల నుంచి సమాచారం అడిగి తెలుసుకున్నారు. ప్రాణనష్టం జరగకుండా చూడటమే లక్ష్యంగా అన్ని పురపాలికలు పని చేయాలని కెటిఆర్ ఆదేశించారు. హైదరాబాద్ నగరంతో పాటు ఇతర ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదల వల్ల ప్రభావితమైన ప్రాంతాలపై ప్రధానంగా దృష్టిసారించి సహాయక చర్యలు వేగవంతం చేయాలన్నారు. వర్షాలు ఇలాగే కొనసాగితే చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. వరుసగా కురుస్తున్న వర్షాల వలన పురాతన భవనాలు కూలే ప్రమాదం ఉన్న నేపథ్యంలో.. ప్రమాదకరంగా ఉన్న వాటిని తొలగించే చర్యలు కొనసాగించాలని కేటీఆర్ సూచించారు. ముఖ్యంగా పట్టణాల్లో ఉన్న కల్వర్టులు, బ్రిడ్జిలకు సంబంధించిన ప్రాంతాలపై దృష్టి సారించి హెచ్చరిక సూచీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

స్థానికంగా ఉన్న పోలీస్, ఇరిగేషన్, విద్యుత్, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ నగరం, పరిసర పురపాలికల్లోని యంత్రాంగం, స్థానిక జలమండలి కలిసి వరద నివారణ, తగ్గింపు చర్యలు చేపట్టాలన్నారు. జిహెచ్‌ఎంసి, జలమండలి అధికారులు కమాండ్ కంట్రోల్ సెంటర్లను విస్తృతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని పురపాలికల్లో చేపడుతున్న చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సిడిఎంఎకు ఆదేశించారు. పట్టణాల్లో ఉన్న లోతట్టు ప్రాంతాలపైనా దృష్టి సారించాలని మంత్రి సూచించారు.

పట్టణాలకు ఆనుకొని ఉన్న చెరువులు, కుంటలు, ఇతర సాగునీటి వనరులకు సంబంధించి నిల్వ సామర్థ్యం, ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లోపై పర్యవేక్షణ నిరంతరం కొనసాగించాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టగానే అత్యవసరమైన రోడ్ల మరమ్మతులు వెంటనే ప్రారంభించాలని కెటిఆర్ అధికారులను ఆదేశించారు.

ఇన్‌ఛార్జీ డిఎంఇని తొలగించాలి

- రెగ్యులర్ డిఎంఇ పోస్టును సృష్టించాలి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తమ డిమాండ్లను 15 రోజుల్లో పరిష్కరించాలని తెలంగాణ టీచింగ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (టిటిజిడిఎ) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ కార్యదర్శి ఎస్.ఎ.ఎం.రిజ్వీకి లేఖ రాసింది.

నిరసన చేస్తున్న డాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు

లేకపోతే నిరవధిక సమ్మెకు వెళతామని హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీలు, బోధనాస్పత్రుల్లో నిరసనల్లో భాగంగా మూడో రోజు బుధవారం కోఠిలోని డిఎంఇ కార్యాలయం ముందు టిటిజిడిఎ రాష్ట్ర నాయకులు, ఆయా యూనిట్ల నాయకులు నిరసన తెలిపారు. అనంతరం ఇన్‌చార్జీ డిఎంఇ డాక్టర్ కె.రమేశ్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ బోధనా వైద్యుల సంఘం ప్రధాన కార్యదర్శి డా జలగం తిరుపతి రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కిరణ్ మాదాల, డా ప్రతిభా లక్ష్మి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి ఎనిమిదేళ్ల గడుస్తున్నా... డిఎంఇ పోస్టును సృష్టించకపోవడం, ఇన్‌చార్జీగా జూనియర్‌ను కొనసాగించడంపై అసహనం వ్యక్తం చేశారు. అవగాహన లేకుండా ఆయన తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాలతో బోధనా వైద్యులు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ప్రశ్నించిన ఉద్యోగులను ఇన్ ఛార్జీ డిఎంఇ వేధింపులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. వైద్యుల సమస్యలను ప్రభుత్వానికి నివేదించడంలో డాక్టర్ రమేశ్ రెడ్డి అలసత్వం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోవిడ్-19 సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందిస్తే తమకు రావాల్సిన 56 నెలల పిఆర్‌సిని డిఎంఇ మంజూరూ చేయలేదని విమర్శించారు. శాశ్వత ప్రాతిపదికన డిఎంఇ పోస్టును సృష్టించాలనీ, 56 నెలల పిఆర్‌సి బకాయిలను చెల్లించాలనీ, సాధారణ బదిలీలను చేపట్టాలనీ, ఈఎల్ ఎన్‌క్యాష్‌మెంటు, కెరీర్ అడ్వాన్సుమెంటు స్కీం అమలు చేయాలనే డిమాండ్లతో డాక్టర్లు నిరసన చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నిరసనల్లో తెలంగాణ ప్రభుత్వ బోధనా వైద్యుల సంఘం అధ్యక్షులు డా.అన్వర్, కోశాధికారి డా.కిరణ్ ప్రకాష్, లోకల్ యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు, ట్రేజరర్లు, ఇతర వైద్యులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీలు, బోధనాస్పత్రుల్లో మూడో రోజు డాక్టర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కొనసాగించారు.

BEFORE THE KARNATAKA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, BASAVA BHAVAN, BANGALORE 560 001

Complaint No. 25/2022

COMPLAINANT :

1. **Mr. Suneel Venati** S/o V Sundara Raja Reddy, Aged 42 years, R/a 942, Embassy Pristine, Iblur Village, Bellandur, Bangalore-560102.

OPPOSITE PARTIES :

1. **M/s Aditi Optima Projects,** Rep. by its Proprietrix, K. Sravanthi Reddy, No. 803, 2nd Floor, 27th Main, Sector-1, HSR Layout, Bangalore-560034.
2. **M/s Aditi Tropica,** Rep. by its Managing Partner, K. Sravanthi Reddy, No.519, First Floor, Opp: Amarjyothi Nursing Home, CMH Road, Indira Nagar, Bangalore-560038.
3. **M/s Sri Sai Mourya Estates and Projects Private Limited,** Having its registered office at 1158, MLA Colony, Road-12, Banjara Hills, Hyderabad, Telangana- 500034 Rep. by its Managing Director,
   Also at # 803, 2nd Floor, 27th Main, 1st Sector, HSR Layout, Bangalore-560034.
4. **C. Ramachandra Reddy** S/o Mr. C.P. Thimma Reddy, Director of Sri Sai Mourya Estates and Projects Private Limited, R/at Plot No.473C-1, Road No.87, Jubilee Hills, Hyderabad- 500033.
5. **S. Jayaprakash** S/o S. Padma Reddy, Director of Sri Sai Mourya Estates and Projects Private Limited, 8-2- 293/82/NL/290, MLA's/MP's Colony, Road No. 10c, Jubilee Hills, Hyderabad-500033.
6. **Mr. V. Suresh Reddy,** Director of Sri Sai Mourya Estates and Projects Private Limited, Residing at No. 104, S.V. Mansion, Road No. 14, Nandi Nagar, Banjara Hills, Hyderabad-500034.
7. **Mr. I. Praveen Reddy** S/o Sri. I. Venkateswarlu, Director of Sri Sai Mourya Estates and Projects Private Limited, Plot # 130, Road-15, Prashasthan Nagar, Jubilee Hills, Hyderabad-500033.
8. **K. Shiva Kiran Reddy,** Managing Partner, M/s Eco Developers, Having its Office at Door No.803, 2nd Floor, Sector-1, 27th Main Road, HSR Layout, Bengaluru-560034.

To,

1. **M/s Aditi Optima Projects,** Rep. by its Proprietrix, K. Sravanthi Reddy, No. 803, 2nd Floor, 27th Main, Sector-1, HSR Layout, Bangalore-560034.
2. **M/s Aditi Tropica,** Rep. by its Managing Partner, K. Sravanthi Reddy, No.519, First Floor, Opp: Amarjyothi Nursing Home, CMH Road, Indira Nagar, Bangalore-560038.
3. **M/s Sri Sai Mourya Estates and Projects Private Limited,** Having its registered office at 1158, MLA Colony, Road-12, Banjara Hills, Hyderabad, Telangana- 500034 Rep. by its Managing Director,
   Also at # 803, 2nd Floor, 27th Main, 1st Sector, HSR Layout, Bangalore-560034.
4. **C. Ramachandra Reddy** S/o Mr. C.P. Thimma Reddy, Director of Sri Sai Mourya Estates and Projects Private Limited, R/at Plot No.473C-1, Road No.87, Jubilee Hills, Hyderabad- 500033.
5. **S. Jayaprakash** S/o S. Padma Reddy, Director of Sri Sai Mourya Estates and Projects Private Limited, 8-2- 293/82/NL/290, MLA's/MP's Colony, Road No. 10c, Jubilee Hills, Hyderabad-500033.
6. **Mr. V. Suresh Reddy,** Director of Sri Sai Mourya Estates and Projects Private Limited, Residing at No. 104, S.V. Mansion, Road No. 14, Nandi Nagar, Banjara Hills, Hyderabad-500034.
7. **Mr. I. Praveen Reddy** S/o Sri. I. Venkateswarlu, Director of Sri Sai Mourya Estates and Projects Private Limited, Plot # 130, Road-15, Prashasthan Nagar, Jubilee Hills, Hyderabad-500033.
8. **K. Shiva Kiran Reddy,** Managing Partner, M/s Eco Developers, Having its Office at Door No.803, 2nd Floor, Sector-1, 27th Main Road, HSR Layout, Bengaluru-560034.

NOTICE TO THE OPPOSITE PARTIES 01 To 08 FOR HEARING OF COMPLAINT IN TELUGU DAILY NEWS PAPER "PRAJASHAKTHI"

Whereas the complainant has filed the complaint against Opposite Parties No. 01 To 08 under section 17 of the Consumer Protection Act claiming reliefes. You are hereby notified to appear before this Hon'ble Commission in person or through a pleader or person authorized as per law to answer all the material question of facts and law relating to the Complaint **on 23rd Day of September, Two Thousand Twenty Two (23/09/2022) at 11.00 AM.**

Take notice that in case of default of your appearance on the day mentioned above complaint will be heard and determined in your absence as per law.

Given under the hand and seal of this Commission **on this 19th day of July Two Thousand and Twenty Two (19/07/2022).**

By order of the Commission,
Asst. Registrar Cum Asst. Admn. Officer,
K.S.C.D.R.C., Bangalore - 560 001.

Advocate for Complainant :

IN THE COURT OF THE HON'BLE BEFORE THE COMMISSIONER FOR EMPLOYEES COMPENSATION AND DEPUTY COMMISSIONER OF LABOUR - I, HYDERABAD AT :: RTC X ROAD, HYDERABAD

E.C.No.109 Of 2019

Between:
D. Balamma and Others
....Applicants
AND
K. Radhika and Others
....Opp. Parties

To,
K. Radhika W/o. K. Prabhakar, R/o. H.No.2-60, Bramhanapally Village, Hayathnagar Mandal, R.R.District.

Where as he above Named Applicants filed the above E.C. for seeking CompensationU/sec.22 of Employes Compensation Act against you and another and the matter is posted you are hereby required to appear before this Hon'ble Court on **08-08-2022** at **3-00 p.m.** either in person or through an Advocate. duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte

(BY ORDER OF THE COURT)
M/s. D. RAVI KUMAR
S. RAVINDER REDDY
Advocates
Flat No.302, Plot No.1, IIIrd Floor, Bhavani Nilayam, Nagarjuna Nagar colony, Champapet, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE BEFORE THE COMMISSIONER FOR EMPLOYEES COMPENSATION AND DEPUTY COMMISSIONER OF LABOUR - I, HYDERABAD AT :: RTC X ROAD, HYDERABAD

E.C.No.76 of 2019

Between:
G. Bhapaiah
....Applicants
AND
Godavari Polymers Pvt. Ltd., and another
....Opp. Parties

To,
Godavari Polymers Pvt. Ltd.,
Rep. By C. Venkateshwar Rao,
R/o. Plot No. 153 B&E, Phase-II, IDa, Cherlapally, Keesara, Medchal District.

Whereas the above named applicants filed the above E.C. for seeking CompensationU/sec.22 of Employes Compensation Act against you and another and the matter is posted your appearance and Counter, if any Hence you are hereby required to appear before this Hon'ble Court on **17-08-2022** at **3-00 p.m.** either in person or through an Advocate. duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte

(BY ORDER OF THE COURT)
M/s. D. RAVI KUMAR
S. RAVINDER REDDY
Advocates
Flat No.302, Plot No.1, IIIrd Floor, Bhavani Nilayam, Nagarjuna Nagar colony, Champapet, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE IIND SENIOUR CIVIL JUDGE RANGA REDDY DIST. AT :: L.B.NAGAR

O.S.No. 70 of 2021

Between
A.N. Sunitha, D/o. A. Srinivasulu, Aged about 48 years, Occ: House hold, R/o.H.No.17-119/57, Annapurna Society, JLNS Nagar, Narasimha Swamy Temple, Malkajgiri, R.R.Dist. 47,
....Plaintiff
AND
N. Ranga Reddy, S/o. N. Venkat Reddy,
Aged about 66 years, Occ: Business, G.P.A.Holder, R/o. 6-3-690/8/2, Siri Residency, Flat No.101, Thakur Hari Prasad Lane, Somajiguda, Hyderabad-82.
....Defendant No.2.

NOTICE

The above Plaintiff is filed petition suit for declaration of Documents null and void of sale deeds doc.No.12055/2003, dated 23-09-2003,doc.No,12734/2006, 14-06-2006 consequential perpetual injunction of suit schedule property Plot Bearing No.2746 of Shanker Hills Colony,' Situated at Vattinagulapally Village,Rajendranagar Mandal, Ranga Reddy Dist., the said suit is posted on **01-08-2022 at:10.30** AM for your appearance personally or through pleader. If any objections/claims you appear on said date, failing which the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)
S. VENKATESHAM
Advocate
Address: # 206, Sri Laxmi Plaza Apartments, Jaffer Ali Bagh, Somajiguda, Hyderabad-500 082.
Mobile :9848052623

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

Laurus Labs Limited

Regd.Office: Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531 021, Andhra Pradesh, India.
Corp.Office: 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad - 500034, Telangana, India.
Tel: +91 40 3980 4333 ; Fax: +91 040 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

(CIN: L24239AP2005PLC047518)

Extract of Unaudited Consolidated Financial results for the quarter ended June 30, 2022 which are prepared in compliance with Indian Accounting Standards.

(₹ in Crores)

SL. No.	Particulars	Quarter ended			Year ended
		30-Jun-22	31-Mar-22	30-Jun-21	31-Mar-22
		(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Audited)
1	Total revenue from operations	1,538.94	1,424.83	1,278.50	4,935.57
2	Net Profit for the period (Before tax, Exceptional and/or Extraordinary items)	355.88	301.71	316.05	1,083.85
3	Net Profit for the period before tax (After Exceptional and/or Extraordinary items)	355.88	301.71	316.05	1,083.85
4	Net Profit for the period after tax (After Exceptional and/or Extraordinary items)	252.23	231.72	241.61	832.23
5	Total Comprehensive Income for the period	251.23	235.54	240.74	833.26
6	Net Profit for the period after tax (After Exceptional and/or Extraordinary items) attributable to:				
	i) Equity holders of the Company	251.28	230.50	241.39	827.52
	ii) Non-controlling interests	0.95	1.22	0.22	4.71
7	Total Comprehensive Income for the period attributable to:				
	i) Equity holders of the Company	250.28	234.32	240.52	828.55
	ii) Non-controlling interests	0.95	1.22	0.22	4.71
8	Equity Share Capital	107.47	107.47	107.32	107.47
9	Reserves (Excluding Revaluation Reserve) and Non-controlling interests as shown in the Audited Balance Sheet				3,243.72
10	Earnings Per Share (Of ₹ 2/- each)				
	1. Basic : ₹ *	4.68	4.29	4.50	15.42
	2. Diluted : ₹ *	4.66	4.28	4.48	15.35

* Not annualised for quarter ended.

Notes :

1. Additional information on Unaudited standalone financial results for the quarter ended June 30, 2022

(₹ in Crores)

SL. No.	Particulars	Quarter ended			Year ended
		30-Jun-22	31-Mar-22	30-Jun-21	31-Mar-22
		(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Audited)
1	Total revenue from operations	1,495.25	1,377.66	1,220.60	4,707.04
2	Profit before tax	327.61	284.97	290.10	975.41
3	Profit after tax	231.61	221.22	222.08	750.09
4	Total Comprehensive Income for the period	231.46	223.01	221.75	750.89

2. The above is an extract of the detailed format of Quarterly Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results are available on the websites of the Stock Exchanges and the Company namely www.bseindia.com, www.nseindia.com and www.lauruslabs.com
3. The above financial results of the Company as reviewed by the Audit Committee has been approved by the Board of Directors at its meeting held on July 27, 2022.

By order of the Board
For **Laurus Labs Limited**

Dr. Satyanarayana Chava
Whole Time Director & Chief Executive Officer

Place: Hyderabad
Date : July 27, 2022

epaper.prajasakti.com